## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.25.11.2017.**

## <u>వివిధ తరహానేరాలకు పాల్పడేనిందితుల అరెస్టు</u>

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

### <u>ఎ.టి.యమ్ దోపిడీకి పాల్పడిన నిందితురాలి అరెస్ట్</u>

ఈ క్రమంలో మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి, బందరు రోడ్డులోని హెచ్.డి.యఫ్.సి బ్యాక్ ఎ.టి.యమ్ దొంగతనానికి ప్రయత్నించిన సి.సి నిడివిలో రికార్డు కాగా సదరు నిందితురాలిని ది.25.11.17న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచరం మేరకు అరెస్టు చేసుయడం జరిగింది.

విచారణలో..తెనాలికి చెందిన కల్లూరు విజయదుర్గ (35) చెడు తిరుగుళ్ళకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో ఎ.టి.ఎమ్ దొంగతనం చేస్తే ఎక్కువ డబ్బులు సంపాదించ వచ్చుఅని ఈ క్రమంలో ది.19.11.17వ తేది రాత్రి సమయంలో మాచవరం, పోలీస్‌స్టేషన్ పరిది బందరు రోడ్డులోగల హెచ్.డి.యఫ్.సి బ్యాక్ ఎ.టి.యమ్ దొంగతనానికి ప్రయత్నించి విఫలమైనది. ఈ నేపథ్యంలో మాచవరం పోలీస్‌స్టేషన్‌లో బ్యాక్‌వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేరస్తులు మరియు అనుమానిత వ్యక్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో, సి.సి నిడివిలో రికార్డు అయిన నిడివిలోని అమ్మాయి మరలా ఈ రోజు ది.25.11.17వ తేది పాలఫ్యాక్టరీ వద్ద గల యాక్సిస్ బ్యాంక్ ఎ.టి.యమ్‌లో మరలా దొంగతనం చేయడానికి ప్రమత్నిస్తుండగా సిసిఎస్ పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు ఆమెను అరెస్టు చేయడమైనది.

### <u>ఇంటిలో పనిచేస్తు ఓనరు గారి ఇంటిలో బంగారం దొంగిలించిన నిందితురాలి అరెస్టు</u>

విచారణలో..విజయవాడ, పకీరుగూడానికి చెందిన గెద్దల మరియమ్మ (48) కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి, బృందావన కాలనీలోని అంజలీ అపార్ట్ మెంట్‌లో ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తుంది ఈ క్రమంలో ది.25.10.2017వ తేది పని చేయుటకు అపార్ట్‌మెంట్‌కు వెళ్ళి పనిచేస్తూ ఇంటిలోని ఓనరు గారికి అనుమనం రాకుండా ఇంటిలోని బీరువాలో మంగళసూత్రాల బంగారు గోలుసును దొంగలించినాది.

ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాది మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేరస్తులు మరియు అనుమానిత వ్యక్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో, ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి శివాలయం వీధిలో బంగారపు షాపుల వద్ద అనుమానంగా తిరుగుతున్న గెద్దల మరియమ్మ (48)ను ఈ రోజు ది.25.11.17వ తేది అరెస్టు చేసి అమె వద్ద బంగారు మంగళసూత్రాల గొలుసును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

### <u>సెల్‌ఫోన్ దొగతనానికి పాల్పడిన నిందిని అరెస్టు</u>

విచారణలో..విజయవాడ, కస్తూరీభాయ్ పేటకు చెందిన అల్లం రవితేజా (26) చెడువ్యసనాలకు అలవాటుపడి తేలికగా డబ్బులు సంపాదించాలని రాత్రిసమయంలో తిరుగుతూ తలుపుతీసిన ఇళ్ళలోకి ప్రవేసించి దొంగతనానికి పాల్పడేవాడు. ఈ క్రమంలో ది.17.11.2017వ తేది సూర్యరావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుష్పాహోటల్ వెనుక గల తలుపులు తెరచిన ఇళ్ళలో, హాస్టల్స్ మరియు హాస్పటల్స్‌లో సెల్‌ఫోన్‌లు మరియు నగదును దొంగలించినాడు.

ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాది మేరకు సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేరస్తులు మరియు అనుమానిత వ్యక్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో, ఎన్.టి.ఆర్ కాప్లెక్స్ వద్ద దొంగలించిన సెల్‌ఫోన్‌లను అమ్మడానికి ప్రయత్నిస్తుడగా ఈ రోజు ది.25.11.17వ తేది అరెస్టు చేసి అతని వద్దనుడి 8 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --